విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 28, ఏప్రిల్ -2025 4 పేజీలు

నేడు కందుకూరులో జాబ్ మేళా :ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) ఆధ్వర్యంలో నేడు సోమవారం ఉదయం టి.ఆర్.ఆర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ నందు జరుగు జాబ్ మేళాను నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు..

జాబ్ మేళా కు హాజరు కావాలనుకునే నిరుద్యోగ యువతీ యువకులు ముందుగా ఈ కింది వెబ్ సైట్ ద్వారా వివరములను నమోదు చేయించుకొని జాబ్ మేళా కు హాజరు కావాలని తెలియజేయడమైనది..వెబ్ సైట్ లింక్ %https:// naipunyam.ap.gov.in/user -registration%వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు..ఇమ్రాన్ 9848050543, బాలశ్రీ 6301543185శ్రావణి 7286822789

రూ.2లకే 20 లీటర్లు సురక్షిత నీటిని సద్వినియోగం చేసుకోవాలి

ఎన్టీఆర్ సుజల స్రవంతిసురక్షిత తాగునీటి పథకం ప్రారంభంలో మంత్రినారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరపాలక సంస్థ 54వ డివిజన్ జనార్దన్ రెడ్డి కాలనీలో ఎన్టీఆర్ సుజల స్రవంతి సురక్షిత త్రాగు నీటి పథకాన్ని రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి డా.పొంగూరు నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.2లకే 20 లీటర్ల సురక్షిత తాగునీటిని తమ ప్రభ చేసుకోవాలన్నారు. నెల్లూరు సిటీ నియోజక వర్గంలో 3 మదర్ ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో ప్లాంట్ పరిధిలో 20 మినీ ప్లాంట్ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 60 మిని ప్లాన్టు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. అవసరమైతే ఇంకా

2

కావలి అభివృద్ధికి విపిఆర్ సహకారం మరువలేనిది

కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తాను

కావలిని కనక పట్టణం చేసి తీరుతాను

ఆత్మీయ సమావేశంలో వెల్లడించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి : కావలి అభివృద్ధికి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిదని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణా రెడ్డి తెలిపారు. ఆదివారం కావలి పట్టణంలోని మినీ స్టేడియంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, కావలి నియోజకవర్గం జనసేన ఇన్చార్జి అలహరి సుధాకర్, బిజెపి కావలి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లా డుతూ బుడంగుంట మీదుగా జగనన్న కాలనీ వైపు ముసునూరులో పమిడి కాలేజీ స్కూల్ దగ్గర హైవే ఎక్కేలా కావలి బైపాస్ కు, కావలి ట్రంక్ రోడ్డు విస్తరణకు ఎంపీ కృషి చేయడం జరిగిందని తెలిపారు. అతిపెద్ద బిపిసిఎల్ పరిశ్రమ రావ డానికి కృషి చేసింది కూడా ఎంపీ వేమిరెడ్డి అని తెలిపారు.కావలి ట్రంక్ రోడ్డు విస్తరణలో డ్రైన్ టు డ్రైన్‌కి రూ.17 కోట్ల మంజూరయి టెం డర్ దశలో ఉన్నాయని తెలిపారు.బైపాస్ కోసం అధికారులు వచ్చి పరి శీలించడం జరిగిం దన్నారు. త్వరలోనే బైపాస్ కూడా మంజూరు కాబోతుందని తెలిపారు. అల్లూరు ప్రాంతంలో కూడా బైపాస్ రావాల్సిన అవసరం ఉందని, అల్లూరుకు ఆ రోడ్డు కూడా వేస్తే మన కావలి లో ఇక రోడ్ల పరంగా ప్రజలకు ఏ రకమైన అసౌక ర్యంగా జరగకుండా ఉంటుందని తెలిపారు. ఆ రోడ్డు కూడా వచ్చేలా చూడాలని ఎంపీ ని కోరారు. అల్లూరు నగర పంచాయతీకి సెంట్రల్ లైటింగ్ కూడా ఎంపీ చొరవతో మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఆగిపోయిన దామవరం ఎయిర్ పోర్టు భూసేకరణ ప్రక్రియ ప్రారంభం అయిందని తెలిపారు. రూ.30 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. బిట్రగుంట రైల్వే

2

మధుసూదన్ కుటుంబానికి అండ-ఎంపీ వేమిరెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.10 లక్షల చెక్కు అందజేత

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఉగ్రవాద దాడిలో మృతి చెందిన కావలి పట్టణానికి చెందిన మధుసూదన్ కుటుంబ సభ్యులను నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆదివారం పరామర్శిం చారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం తరఫున వారికి పది లక్షల చెక్కును కావలి ఆర్డిఓ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నేతలు అందజేశారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. ఈ సంద ర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాద దాడి జరగడం దురదృష్టకరమన్నారు. దాడిలో కావలికి చెందిన మధుసూదన్ మృతి చెందడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ స్థితిగతులను పరిశీలించామని, తప్పకుండా ప్రభుత్వం తరఫున తగిన న్యాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన 10 లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.కేంద్ర ప్రభుత్వం

2

ఇస్కఫ్ రాష్ట్ర కమిటీకి నెల్లూరు జిల్లా నుంచి ముగ్గురు సభ్యులు,ఆహ్వానితులుగా ఒకరు ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఇస్కఫ్ రాష్ట్ర కమిటీకి నెల్లూరు జిల్లా నుండి ముగ్గురు ఎంపికయ్యారు. అదేవిధంగా ఒక మహిళను ప్రత్యేక ఆహ్వాని తులుగా తీసుకున్నారు. వారిలోరాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఎస్వి రమేష్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా విఎస్ఆర్ మూర్తి రాష్ట్ర కమిటీ సభ్యులుగా దయాశంకర్ మహిళా ఆహ్వానితురాలుగా మహాలక్ష్మిలను ఎన్నుకున్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఈనెల 26 27 రెండు రోజులు జరిగిన 20వ రాష్ట్ర మహాసభలకు నెల్లూరు జిల్లా నుండి 300 మంది సభ్యత్వం అందించడం జరిగింది అదేవిధంగా 9 మంది రాష్ట్ర మహాసభలకు జిల్లా నుంచి ప్రతినిధులుగా హాజరైనారు ఈ మహాసభలలో నెల్లూరు జిల్లా నుంచి ఎన్నికైన వారు జిల్లాలో ఇస్కఫ్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర నూతన కార్యవర్గం కోరింది.

ఇండియాలో ఇప్పుడు ఏం చేయాలి? పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-కందుకూరు : కా. సాదు మాల్యాద్రి రచించిన ఇండియాలో ఇప్పుడు ఏం చేయాలి? పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం కందుకూరు స్వర్ణ ప్యాలస్ హాల్ ఆదివారం కె.మోహనరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రో..అబ్దుల్ నూర్ బాషా ఇండి యాలో ఇప్పుడు ఎం చేయాలి పుస్తకాన్ని అవిస్కరించటం జరిగింది.. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన జి.లక్ష్మీ నరసయ్య పుస్తక పరిచయ కార్యక్రమం చేస్తూ ఈ పుస్తకం చాలా వాడి వేడిగా ఉందని సాదు మాల్యాద్రి తాను జీవితం అంతా పోరాటం కా.. మారోజు వీరన్న కొన సాగింపు ఈ పుస్తకం ...ఐడెంటిటీ అలయెన్స్ దిశగా దళిత బహుజనులు అడుగులు ముందుకు వేయాలని పిలుపు నిచ్చాడు. వికేసి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు యన్ జె.విద్యాసాగర్ మాట్లాడుతూ దళిత బహుజనులు అందరూ రాజ్యాధికార దిశగా మన ఓట్లు మనం వేసుకుని అధికారం హస్త గతం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బద్దిపూడి జయ రావు. లిబరేషన్ కాంగ్రెస్ నాయకులు యం.బుద్ధకోటి... డి చార్వాక, ఎరుకుల సంఘం నాయకులు యన్.మోహన్ కుమార్ ధర్మ..బీఎస్పీ కందుకూరు ఇన్చార్జి పెరం సత్యం... సామాజిక వేత్తలు పాలేటి కోటేశ్వ రరావు...బొక్క వేంకటేశ్వర్లు (బీవీ), సహజ నందం తదితరులు పాల్గొ న్నారు.ఈ కార్యక్రమానికి చుట్టూ పక్కల గ్రామాల నుంచి ప్రజలు ప్రజా స్వామిక వాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

మామిడి దుకాణదారుల నుంచి

విద్యుత్ అధికారుల నిలువ దోపిడీ.?

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలో విద్యుత్ అధికారులు అందిన కాడికి దోచుకుంటున్నారు. మామిడికాయల సీజన్ రావడంతో ఉలవపాడు హైవేపై ఇరువైపుల మామిడి దుకాణాలు ఏర్పాటు చేయటం సహజం. ఆ దుకాణాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకునేందుకు తాత్కాలికగా కలెక్షన్లు విద్యుత్ శాఖ వారు అందిస్తారు. అయితే దీనికి ప్రభుత్వానికి చెల్లించవలసిన సొమ్ము చెల్లించగా పైన సుమారు మూడు వేల రూపాయలు వసూలు చేస్తూ దండుకుంటున్నారు. గతంలో కూడా ఇలా ఉన్నా, ఇప్పుడు ఎవరూ లేకపోవడంతో కొంతమేరకు తగ్గిందని అనుకున్నప్పటికీ అలవాటు పడ్డ వ్యక్తులు దుకాణదారుల దగ్గర దండి అధికారులకు అందజేస్తున్నారని సమాచారం. గతంలో ఒక దుకాణానికి సుమారు రూ.2000 వసూలు చేస్తుండగా, ఇప్పుడు పెంచి రూ.3000 పైగా వసూలు చేస్తున్నారనే విమర్శలున్నాయి. ఇంత కాడికి దోచుకుం టున్న ఉన్నతాధికారులకు తెలియదా అంటే వారికి దీంట్లో భాగం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా జిల్లా అధికారులు కలగజేసుకొని దొరికిన కాడికి దోచుకుంటున్న అధికారులపై చర్యలు తీసుకొని మామిడి దుకాణదారులను విద్యుత్తు అధికారుల దోపిడీ నుండి కావాలని పలువురు కోరుకుంటున్నారు.

నీటిని సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)
ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు.ఇప్పటికే 47వ డివిజన్‌లో ఒక మదర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. మరొకటి ఆదివారం 54వ డివిజన్‌లో ప్రారంభించామన్నారు. వచ్చే నెల 15 లోగా మరో ప్లాంట్ ప్రారంభిస్తామన్నారు.ఒక్కో ప్లాంట్ నుండి ప్రతి రోజు లక్షలీటర్ల త్రాగునీరు ఉత్పతిఅవుతుందని, ఈ 3 ప్లాంట్‌ల వల్ల 3లక్షల లీటర్ ల సురక్షిత నీరు ప్రజలకు 2 రూపాయలకు అందుతుందన్నారు.53,54 డివిజన్ల కు 50 లక్షల వ్యయం తో షాది మంజిల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. 15 రోజులలో పని ప్రాంభించి 3 లేదా 4 నెలలో పూర్తి చేస్తామన్నారు.2018 లో తమ ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌గా ఎన్టీఆర్ సుజల స్రవంతి కార్యక్రమం చేపట్టాం.2 రూపాయలకు 20 లీటర్లను ప్రజలకుఅందించాలన్నారు. నెల్లూరులో 6 లక్షల లీటర్ల నీటిని ఇవ్వడానికి 6 కోట్లు ఖర్చు చేశాం.మా ప్రభుత్వం మీద కోపంతో గత ప్రభుత్వం ఈ పథకాలను నిర్వీర్యం చేసింది.ఆ 6 కోట్లునిధులు వృథా అయ్యాయి అని మంత్రి నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు. పాల్గొన్నారు.

మధుసూదన్ కుటుంబానికి అండ-ఎంపీ వేమిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)
తరఫున వారికి అందాల్సిన సదుపాయాలను అందజేసే ప్రయత్నం చేస్తా మని స్పష్టం చేశారు. అవసరమైతే కుటుంబంలో ఒకరికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా తాము ప్రయత్నిస్తామని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకునే నిర్ణయా లకు మేమంతా కట్టుబడి ఉంటామని, పాకిస్తాన్‌పై ప్రతీకారం తీసుకునేందుకు కేంద్రం చూస్తోందన్నారు. ఇప్పటికే సింధూ జలాలను నిలిపివేసిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబంలో పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర మాట్లాడుతూఉగ్రవాద దాడులు జరగడం దురదృష్టకరమని, మధుసూదన్ రావు మృతి చెందడం కుటుంబానికి తీరని లోటన్నారు.పాకిస్తాన్ చర్యలను ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఎదుర్కొందామని, ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు భారతదేశం ఏకం అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మృతుల కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలియజేస్తున్నామన్నారు. కని పెంచిన తల్లి,తండ్రులకు వృద్ధాప్యంలో చేదోడుగా ఉండాలని విదేశాల్లో ఉన్నత కొలువులను సైతం వదులుకొని వచ్చిన మధుసూదన్ ముష్కరుల బారిన పడి ప్రాణాలు కోల్పోవడం మనస్సును కలిచివేస్తోందని అన్నారు.

విపిఆర్ సహకారం మరువలేనిది

(మొదటి పేజీ తరువాయి)
అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నామని తెలిపారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ని ఇక్కడ పెడితే 10వేల మందికి ఉద్యోగాలు అవకాశాలు వచ్చే అవకాశం ఉంటుందని, నేను ముఖ్యమంత్రికి నివేదికలు ఇవ్వడం జరిగిందన్నారు. వేమిరెడ్డి, బీద రవిచంద్ర, బీద మస్తాన్ రావు తో కలిసి తప్పకుండా అతి తొందరలో బిట్రగుంటకు కూడా ఒక శుభవార్తని అందించే కార్యక్రమానికి నాంది పలకబోతున్నామని అన్నారు. ఇద్దరి ధ్యేయం ఒకటే అని ఈ కావలిని అభివృద్ధి చేయటమే అని, అది నిరంతరం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేగా 10 నెలల కాలం పూర్త అయిందని, కార్యకర్తల జీవితాల్లో వెలుగులు నింపటానికి, వారి సంక్షేమానికి త్వరలో ఒక కార్యాచరణ చేపట్టి, సహకారాలు అందిస్తామని తెలిపారు. కావలి గడ్డ మీద చేసే ప్రతి పని బిజెపి, జనసేన, తెలుగుదేశం కార్యకర్తలకు ఇచ్చేలా చూస్తానని తెలిపారు. కావలి ని కనకపట్టణం చేయడమే తన ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

జమ్ముకాశ్మీర్ లో హిందువుల పై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ ము స్లిం మైనారిటీల నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-రాపూరు: జమ్మూ కాశ్మీ ర్ లోని పహల్లామ్ లో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ రాపూరు మండ లంలో ముస్లీం మైనారటీలు రాపూ రు పట్టణంలోని పెద్ద మసీదు నుం డి ఆర్టీసి సేంటర్ వరకు కోవ్వత్తుల వెలుగులతో నిరసన ర్యాలీ నిర్వ హించారు తరిమికోట్టాలి తరిమికో ట్టాలి పాకిస్తాన్ ఉగ్రవాదులను తరమికోట్టాలని,హిందూ ముస్లీం ఏక్ హై హిందుస్థాన్ అమరహై, సారెజహనె అచ్చ హిందుస్థాన్ హమారా అనె నినాదలతో రాలీ నిర్వహించి ఆర్టీసి సేంటర్ లో మృతి చెందిన వారికి రెండు నిమి షాలు వారి అంత్మశాంతికోసం మౌ నం పాటించారు.

పేదరికం లేని సమాజం కోసం మార్గదర్శి - బంగారు కుటుంబంలో భాగస్వాములు కండి :కలెక్టర్ ఆనంద్ పిలుపు

విశాలాంధ్ర-నెల్లూరు : పేదరికం లేని సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన మార్గదర్శి -బంగారు కుటుంబం పథకంలో ఆసక్తి ఉన్నవారు స్వచ్ఛందంగా భాగస్వాములు కావచ్చని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. ఆదివారం ఆయన మార్గదర్శి - బంగారు కుటుంబం పథకం గురించి టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు ఒక లక్ష కుటుంబాలు p4 (public private peoples partenership) లో సహాయం అవసరం ఉన్న కుటుంబాలుగా గుర్తించడం జరిగిందని అన్నారు .ప్రభుత్వ ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు, ధనికులు , సేవా భావం కలిగిన వారు ఈ పథకంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావచ్చని కలెక్టర్ అన్నారు. జిల్లాలోప్రతి శాఖ కనీసం 10 మందిని మార్గదర్శి- బంగారు కుటుంబం పథకంలో పేదవారికి సహకారం అందించే విధంగా భాగస్వాములయ్యేటట్లు అవగాహన కల్పించాలన్నారు. ఎవరినీ బలవంతంగా ఈ పథకంలో చేర్చవద్దని, ఇది కేవలం స్వచ్ఛంద పథకమేననిఅన్నారు.పేద కుటుంబాలను పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి ఆ కుటుంబాలను దత్తత తీసుకోవడం, వారికి మార్గదర్శకులుగా ఆర్థిక సహకారం అందించడం సంపద,ఆరోగ్యం సృష్టించటం ద్వారా సంతోష్ ఆంధ్రప్రదేశ్ చేయాలన్నారు. కుటుంబాలలో అవసరాలను గుర్తించి సహకారం అందించటం , వ్యాపార రుణాలు ఇప్పించటం , యువతకు కెరీర్ గైడెన్స్ అందించడం , కుటుంబాలలో, గ్రామాలలో, సమాజంలో అవసరాలను గుర్తించి ఆర్థిక సహాయం అందించటం ద్వారా సమస్యలను పరిష్కరించడం,వారితో అనుబంధం పెంపొందించు కోవడం ద్వారా సేవలందించవచ్చు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు ఈ పథకంలో అవకాశం ,ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ పేదరిక నిర్మూలనలో బాగా స్వాములు అయి పేదరికం లేని జిల్లాగా మార్చాలన్నారు.

వెంకటగిరిలో ఉచిత సంతాన సాఫల్య కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరిలోని పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న గోపాల్ హాస్పిటల్ నందు నెల్లూరుకు చెందిన వాచ్యువల్ బ్రో ఐవిఎఫ్ కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కేంద్రంలో ఉచితంగా దంపతులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తామని గారు గత 25 సంవత్సరాలుగా ఎంతో అనుభవం కలిగిన విజయవాడ నెల్లూరుకు చెందిన డాక్టర్లచే చాలా తక్కువ ఖర్చుతో ఐవీఎఫ్ ద్వారా దంపతులకు సంతానాన్ని కలిగిస్తామని ఈ అవకాశాన్ని దంపతులు ఉపయోగించుకోవాలని పెళ్లయిన సంవత్సరం వరకు పిల్లలు లేకపోతే డాక్టర్లతో చూపించుకోని లోపాలను కనుగొని ట్రీట్మెంట్ తీసుకుంటే చక్కని సంతానం కలుగుతుందని వైద్యులు తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ వెంకటరమణా మాట్లాడుతూ ఇప్పటివరకు లేనివిధంగా వెంకటగిరిలో ఉచిత మెడికల్ క్యాంపు ద్వారా ఐ వి ఎఫ్ పద్ధతిలో సంతాన సాఫల్య కేంద్రాన్ని సంతోషంగా ఉందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నెల్లూరు విజయవాడ నుంచి డాక్టర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొంటున్నారని ప్రతి ఒక్కరు ఏ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు కాలుష్యం వల్ల పర్యావరణంలో అసమాన తల వల్ల ఒత్తిడి వల్ల దంపతుల్లో సంతాన సాఫల్యం తరిగిపోతూ వస్తున్నదని అనుభవజ్ఞులైన ఇలాంటి డాక్టర్లతో పరీక్షలు చేయించుకుని సమస్యను వ్యక్తిపై చేయించుకుని కొత్త టెక్నాలజీ ద్వారా సంతాన సాఫల్యం సులభం అవుతుందని తెలిపారు ఐ వి ఎఫ్ పద్ధతుల ద్వారా సంతానం సాఫల్యం జరిగి సంతోషంగా వినియోగించుకోవాలని కోరారు బిడ్డలు లేని తల్లిని గొడ్రాలుగా గా సమాజంలో చాలా చిన్న చూపుతో చూస్తున్నారని సొసైటీలో ఆ తల్లిని సూటిపోటి మాటలతో చాలా ఇబ్బందులు పెడుతున్నారని కొన్ని సందర్భాల్లో రెండో పెళ్లి కూడా ప్రోత్సహిస్తున్నారని అవమానాలు గురికావాల్సి వస్తున్నదని, రని సొసైటీలో ఆ తల్లిని సూటిపోటి మాటలతో చాలా ఇబ్బందులు పెడుతున్నారని కొన్ని సందర్భాల్లో రెండో పెళ్లి కూడా ప్రోత్సహిస్తున్నారని అవమానాలు గురికావాల్సి వస్తున్నదని కొన్ని సందర్భాలలో ఆ తల్లులు ఆత్మహత్యలకు సైతం గురి అవుతున్నారని ఇలాంటివి లేకుండా ఐ వి ఎఫ్ కేంద్రాల ద్వారా సంతానాన్ని కలిగించుకోవాలని కోరారు. అనంతరం ఎంపీడీవో కోటేశ్వరావు మాట్లాడుతూ వెంకటగిరిలో ఇదే ప్రథమంగా బాధపడుతూ ఉన్నవారికి సంతాన సాఫల్యం కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉచిత వైద్య శిబిరం ద్వారా నిర్వహించడం గొప్ప విషయమని ఈ విషయంలో గోపాల్ ఆసుపత్రిని అభినందించవలసిందిగా కోరారు అనంతరం ఓజిలి ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ మంచి ఆలోచనలతో ప్రజలకు ఉపయోగ పడే ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ప్రజల అదృష్టంగా భావించవచ్చునని సంతానం లేని వారికి ఐవీఎఫ్ ద్వారా సంతానం కలిగించడం ఒక మంచి ప్రోగ్రామ్ సులభమైన మార్గంగా చెప్పవచ్చునని తెలిపారు.

జొన్నవాడ దొడ్ల డైరీ సమీపంలో ఉన్న వైన్ షాపు వద్ద గంజాయి బ్యాచ్ హల్చల్

విశాలాంధ్ర-నెల్లూరు :జొన్నవాడ దొడ్ల డైరీ సమీపంలో ఉన్న వైన్ షాపు వద్ద గంజాయి బ్యాచ్ హల్చల్ చేశారు. ఇద్దరు యువకులపై కత్తులతో దాడి చేసి మెడలో చైన్ తెంచుకుపోయారు. దుండగులు అడ్డుపడిన యువకుడు పై బీరు బాటిల్లతో తల పగలకొట్టి మరి చైన్ చార్జింగ్ చేశారు. పోలీసులు ఎన్ని వార్నింగ్లు ఇచ్చిన మారని దొంగలు వీడియో తీస్తున్న మరొకరిని కత్తితో మెడపై పెట్టి బెదిరించి వీడియోని డిలీట్ చేపించిన దుండగులు. దెబ్బలు తగిలిన బాధితులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు తలకు కుట్లు పడడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇటువంటి చర్యలకు దిగుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారు.

పోలేరమ్మ జాతర మహోత్సవ పోస్టర్లు విడుదల !ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేటలో మే నెల 5, 6,7 తేదీల్లో శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవ ఆహ్వానము పోస్టర్లు విడుదల చేసిన సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ. నాయుడుపేట పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద జరిగిన నాయుడుపేట గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవ ఆహ్వాన పోస్టర్లు ను సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మాజీ పార్లమెంట్ సభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్, నెలవల సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటగిరి, కనుపూరు ను తలపించే విధంగా ఎన్నో ఏండ్లుగా నాయుడుపేట పట్టణంలో గడియారం సెంటర్ వద్ద గల గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరగటం ఆనవాయితీ అని వారు తెలిపారు. కుల మతాలకు అతీతంగా జాతర మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తమ కోర్కెలను కోరుకొని మొక్కులు తీర్చడం ఆనవాయితీ అన్నారు. ప్రతి ఏటా లాగా ఈ మే నెలలో 5, 6, 7 తేదీలలో జాతర మహోత్సవం చేయుటకు కమిటీ నిర్ణయం ప్రకారం దేవదాయ ధర్మదాయ శాఖ వారి ఆధ్వర్యంలో జరుగునని వారు తెలిపారు. ఈ యొక్క మహోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృప కటాక్షములు పొందగలరని తెలియజేశారు. అమ్మవారి చల్లని దయతో సూళ్లూరుపేట నియోజకవర్గం మొట్టమొదటి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆమె చల్లని దీవెనలతో నేను కావటం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ నేలవల విజయశ్రీ అన్నారు.

అర్హులైన మత్స్యకారులకు భరోసా పంపిణీ

విశాలాంధ్ర-ముత్తుకూరు :ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత ఎన్నికల ముందు మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకారులకు 20 వేల రూపాయలను వారి అకౌంట్లో జమ చేశారని ఆదివారం టిడిపి మత్స్యకారుల సంక్షేమ సంఘం సర్వేపల్లి నియోజకవర్గం అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు తెలిపారు. ముత్తుకూరులో ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి సహకారంతో సర్వేపల్లి నియోజకవర్గంలోని మత్స్యకారులకు మత్స్యకార భరోసా వచ్చిందన్నారు. సముద్రంలో చేపలు గుడ్లు పెట్టే సమయం అయినందున సముద్రంలో మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని అందువల్ల వారికి జీవనోపాధికై గత ప్రభుత్వం పదివేల రూపాయలు ఇవ్వగా ప్రస్తుత ఎన్డీఏ కూటం ప్రభుత్వం 20వేల రూపాయలు వంతన ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే ముత్తుకూరు మండలంలో 1,423 మంది మత్స్యకారులు వేటకు వెళుతున్నట్టుగా పేర్లు నమోదు చేసుకోగా అందులో 1,222 మందికి అర్హులుగా భావించి వారి అకౌంట్లో 20 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. అయితే కొందరికి గత ప్రభుత్వంలో ఉన్న ఆంక్షలు కారణంగా 201 మందికి భరోసా కు అర్హత సాధించినందున వారికి మత్స్యకార భరోసా ఇవ్వలేదని ఆయన తెలిపారు. సంక్షేమానికి అన్ని విధాల ముందు ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా బాల వికాస్ కార్యక్రమం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మే జర్ పంచాయతీ లోని ముద్దులు మడుగు సెంటర్ లోని సింహపురి ఇఎం స్కూల్ లో ఆదివారం ఉదయం 10,గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పొదలకూరు ఖండ, రాపూరు ఖండల నుండి సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా నిర్మాణం చేసిన దేవాలయం కేంద్రంగా బాలవికాస్ (సాయంత్రంబడి) నిర్వహించారు. ఆయా కేంద్రాలలో వున్న పిల్లలతో వార్షికోత్సవం నిర్వహించడం, ఈ కార్యక్రమంలో 105 మంది పిల్లలు,60 మంది తల్లిదం డ్రులు, దేవాలయం కమిటీ వారు అర్చకులు మండల కమిటీ ఇలా మొత్తం 200మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్ ఎస్ ఎస్ ప్రాంత ప్రచార ప్రముఖ్ భయ్యా వాసు, జయకృష్ణ ప్రభుజీ (ఇస్కా న్)ఎస్ఎస్ఎఫ్ జిల్లా సహ కన్వీనర్ దాసరి రమేష్,ఎస్ఎస్ఎఫ్ జిల్లా మహిళా సహ కన్వీనర్లు అంజమ్మ స్రవంతి, ఎస్ఎస్ఎఫ్ జిల్లా ధర్మ ప్రచారక్ భాస్కర్,ఎస్ఎస్ఎఫ్ జిల్లా బాలవికాస్ కన్వీనర్ మారుతిశ్వర్, ఎస్ఎస్ఎఫ్ జిల్లా మహిళా సమన్వయ ప్రముఖ్ కోటంరెడ్డి రాఘవ రెడ్డి, ఎస్ఎస్ఎఫ్ ధర్మప్రచారక్ గణ పతి,ఖండ ధర్మాప్రచారకులు మండలకమిటీ పురుష కన్వీనర్లు, మహిళా కన్వీనర్లు పాల్గొన్నారు.

పేద పిల్లలకు ఉచిత ఒడుగులు, పోషకాహారం

విశాలాంధ్ర-కావలి : సలఫీ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాంతంలో 35 మంది నిరుపేద పిల్లలకు ఉచితంగా ఓడుగుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు అవసరమైన మందులతో పాటు పోషకాహారాన్ని కూడా ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాఫిజ్ జమాత్ టౌన్ సెక్రటరీ షేక్ జమీర్, అహ్లే హదీస్ జమాత్ టౌన్ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ రెహ్మాన్, మండల ప్రెసిడెంట్ షేక్ రహీమ్ బేగ్ హాజరయ్యారు. వారు ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు.సలఫీ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన దాతలు ఎస్.కె. సఫాబాబు, ఎస్.కె. మస్తాన్ వలి, ఎస్.కె. రిజ్వాన్, పి. అంజద్ ఖాన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ పేద పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు.తమవంతు సహాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు.ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించడానికి దాతల సహకారం ఎంతో అవసరమని వారు తెలిపారు.

పదో తరగతిలో ఉత్తమ ఫలితం సాధించిన హీనాకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కందుకూరు : మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తున్న నాగార్జున పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలియ జేసిన ముస్లిం ఐక్యవేదిక, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ, దమ్మచక్ర ఫౌండేషన్ నాయకులు ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యున్నతమైనటువంటి ర్యాంక్ సాధించిన మైనారిటీ బాలిక షేక్ హీనాను ఆదివారం స్కూలు ఆవరణంలో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక నియోజకవర్గం అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ పేద మైనారిటీ వర్గ బాలికలను చదువుల్లో రాణించే విధంగా ప్రోత్సహించి రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించే విధంగా కృషి చేస్తూ మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తున్నారని స్కూల్ డైరెక్టర్ షాలిని రెడ్డిని అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి,సామాజిక వర్గానికి సేవలు చేయాలని ఉత్తమ ఫలితాలు సాధించిన ర్యాంకర్ ఎస్.కె హీనాకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బహు మతిని అందించారు . దమ్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షులు గాండ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ విద్య విజ్ఞానాన్ని అందిస్తుందని చదువు తోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ కార్యదర్శి చనమాల కోటేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులతో పాటు గురువులకు మంచి పేరు తెచ్చే విధంగా ఉత్తమ ఫలితం సాధించిన హీనా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దుశ్శాలువాతో డైరెక్టర్ షాలిని రెడ్డిని,హీనాను సంయుక్తంగా సత్కరించారు. రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ షబ్బీర్ అహ్మద్ పూల గుత్తెను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఉస్మాన్, లాలు, మిలిటరీ రియాజ్, షేక్ ఖాజా హుస్సేన్, ఎస్.డి.పి.ఐ మౌలానా అసదుల్లా, యస్. కె.మదర్, అలంకార్ జహంగీర్, షేక్.జిలాని, టైలర్ మహబూబ్ బాషా, షేక్.జహంగీర్ మలాంగ్, షేక్ రఫీ, న్యాయవాది ముప్పవరపు కిషోర్,యాజమాన్యం మర్రెడ్డి, కరణం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు షేక్ సోఫియా, షేక్ షాహినా తదితరులు పాల్గొన్నారు. రోబోటిక్ ల్యాబ్ ను సందర్శించి విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక జ్ఞానాన్ని అందించటానికి చేస్తున్న కృషిని ప్రశంసించారు.

అడవి పందిని తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

విశాలాంధ్ర-ఉదయగిరి : దుత్తలూరు (మం) నందిపాడు సమీపంలో అటవీ పందిని తరలిస్తున్న ముగ్గిరిని అరెస్ట్ చేసినట్లు ఉదయగిరి అటవీశాఖ రేంజ్ అధికారి బీఎస్ కుమార్ రాజా ఆదివారం తెలిపారు. అటవీ శాఖ సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తుండగా ముగ్గురు నిందితులు ఆటోలో అటవీ పంది కళేబరాన్ని తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. ఈ మేరకు పంది మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేసినట్లు తెలిపారు. ఆటో సీజ్ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. విచారణ జరిపి కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

నేడు ప్రజా విజ్ఞప్తుల పరిష్కారం వేదిక - ఎంపిడిఓ భవాని

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మం డల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10 గంటలనుండి ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ డే) కార్యక్ర మం నిర్వహించబడును కావున రాపూరు మండల పరిధిలోని 21 గ్రామ పంచాయతీల లోని ప్రజల సమస్యలను పరిష్కరించుటకొరకు అర్జీలు స్వీకరించబడును .ఈ స మావేశమునకు మండల్ లెవెల్ అధికారులు అధికారులు అందరూ హాజరు కావలసినదిగా తెలియజె యడ మైనదని మండల అభివృద్ధి అధికారిణి భవాని తెలియజెసారు.

ఉగ్రవాదుల దాడికి నిరసనగా మైనార్టీల కొవ్వొత్తుల నిరసన

విశాలాంధ్ర -మనుబోలు: ఉగ్రవాదిల దాడికి నిరసనగా మనుబోలు మండల మైనార్టీల కొవ్వొత్తుల నిరసన ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాదులు కాశ్మీర్లో భారతీయులపై దాడికి పాల్పడడం హేయమైన చర్య అని ఖండించారు. ఉగ్రవాదుల్ని అంతమొందించేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాదం దేశ మనుగడకు అగాతం కలిగిస్తోందని అన్నారు. ఉగ్రవాదులపై కఠినమైన చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో మరెన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత దుర్మార్గానికి ఓడికట్టిన ఉగ్రవాదులను వెంటనే పట్టుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొవ్వొత్తుల ర్యాలీతో పురవీధుల్లో తిరిగారు. ఈ కార్యక్రమం సర్వేపల్లి మైనార్టీ నేత అమీర్ భాష ఆధ్వర్యంలో నిర్వహించారు. జనసేననాయకులు జాకీర్, మాసం బాయ్, మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

గుంటక రామలక్ష్మమ్మకి శ్రీరామసాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సేవా పురస్కారం

విశాలాంధ్ర -కందుకూరు : జనార్ధన కాలనీలోని ఎంపీపీ ఎస్ స్కూలు ప్రధానోపాధ్యాయురాలుగా జి.రామలక్ష్మమ్మ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆమె చేసిన వివిధ రకాల సేవలను గుర్తించి శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వారు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ప్రతిభా పురస్కారంతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ తన ఉపాధ్యాయ వృత్తి పట్ల ఎంతో అంకితభావంతో, నిబద్ధతతో ఉద్యోగం చేస్తూ, అటు కుటుంబంలోని ఇద్దరు కుమారులను డాక్టర్లుగా చేసి, సమాజానికి ఎన్నో సేవలు అందించిన రామలక్ష్మమ్మ ఉద్యోగ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో తన భర్తతో కలిసి సమాజానికి మరిన్ని సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ రవ్వా శ్రీనివాసులు పామూరు రోడ్డు కోదండ రామాలయం వైస్ ప్రెసిడెంట్ గుర్రం అల్లూరయ్య, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ కోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మే 2న ఉచిత చిత్రకళ తరగతులు

విశాలాంధ్ర-ఉదయగిరి: ఉచిత చిత్రకళ తరగతులను మే 2వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ కండక్టర్ కళాకారుడు చిత్రకారుడు వై. సుదర్శన్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంత విద్యార్థులు యువతను దృష్టిలో ఉంచుకొని ఉచిత చిత్రకళ తరగతులు ప్రారంభం చేయుటకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. చిత్రకళను నేర్చుకునేందుకు చిత్రకారులు ఎంపిక ఏప్రిల్ 30వ తేదీన స్థానిక జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులు యువత తల్లిదండ్రుల తో సమావేశం జరుగుతుందన్నారు. అక్కడ వచ్చిన విద్యార్థులను ఆసక్తి గల యువతని బట్టి వారిని కేటగిరీలుగా డివైడ్ చేసి వారికి మే 2వ తేదీ నుండి క్లాసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. చిన్నపిల్లలకి ఒక టైం మధ్యతరగతి పిల్లలకి మరొకటై 8, 9, 10 సం వారికి వేరొక టైం కేటాయించే విధంగా ఆరోజు విభజించబడుతుందని కావున విద్యార్థులు వారి తల్లిదండ్రులు వచ్చి ఆరోజు ప్రోగ్రాం పాల్గొని పిల్లలకు సంబంధించి సమయాలను ఎంపిక చేసుకోవాలన్నారు. ఎవరి అర్హతను బట్టి వారికి వారి వారి వయసును బట్టి వాళ్ళ అర్హతను బట్టి కోచింగ్ ఇవ్వబడుతుందని వారికి కావలసిన మెటీరియల్ పెన్సిల్ చార్ట్ పెయింట్స్ లను కాకర్ల చారిటబుల్ ట్రస్టు నుండి అక్కడికి వచ్చే ప్రతి కళాకారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా కళాకారుడు చిత్రకారుడు తను వేసిన తన చిత్రాలు తీసుకొచ్చి ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఇంజనీరింగ్, సైన్స్ తదితర విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని జ్ఞానాన్ని పెంపొందిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

10లో 590 మార్కులు సాధించిన విద్యార్థికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సన్మానం

విశాలాంధ్ర-నెల్లూరు:10 తరగతిలో 590 మార్కులు సాధించిన ఊటుకూరు పెద్దపాళెం గ్రామానికి చెందిన ఎం తులసీరాం అనే విద్యార్థిని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సన్మానించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా తులసీరాంను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విద్యార్థులకు సూచించారు.

పెన్షన్ పొందుతూ మరణించిన వారి భార్యలకు పెన్షన్ అవకాశం-ఎంపిడిఓ భవాని

విశాలాంధ్ర-రాపూరు: పెన్షన్ పొందుతూ మరణించిన వారి భార్యలకు పెన్షన్ పొందే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్లు రాపూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎం.భావానీ తెలిపారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ రాపూరు మండలంలో డిసెంబర్ 1 2023 నుంచి అక్టోబర్ 31 2024 మధ్యకాలంలో పెన్షన్ పొందుతూ మరణించిన వారి భార్యలకు మాత్రమే పెన్షన్‌కు నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు ఆమె తెలిపారు. అలాగే రాపూరు మండలంలో పెన్షన్ పొందుతూ మరణించిన 119 మంది స్థానంలో వారి భార్యలకు మాత్రమే వితంతు పెన్షన్ మంజూరు చేయుటకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పెన్షన్ దారులు వితంతువులు వెంటనే తమ సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్‌ను ఆధార్, డెత్ సర్టిఫికెట్, మొదలు ధృవీకరణ పత్రాలతో సంప్రదించవలసినదిగా ఎంపీడీవో భవానీ తెలిపారు. వీరికి మే నెల 1వ తేదీ నుంచి పెన్షన్ అందజేయడంజరుగుతుందన్నారు.

ఏపూరు గ్రామంలో సీతారాముల కళ్యాణ వైభోగం

విశాలాంధ్ర-రాపూరు:మండలంలోని ఏటూరు గ్రామంలోని పంచాయతీ పరిధిలోని అడవిలో వెలసి యున్న శ్రీరామ మందిరంలో సీతారాముల వారి కళ్యాణం శనివారం రాత్రి కన్నుల పండువగా నిర్వహించారు. పెంచలకోన క్షేత్ర వేద పండితులు నాగరాజు స్వామి వార్ల మంత్రోచరణలతో వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. ఆలయ కార్యనిర్వహకులు,గ్రామ పెద్దలు శ్రీ సీతారాముల కళ్యాణం వైభ వంగా నిర్వహించారు.ఆదివారం వసంతోత్సవాలు నిర్వహించారు. సోమవారం పారువేట అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు,గ్రామ పెద్దలు తెలిపారు.

ప్రభుత్వప్రాథమికపాఠశాలలనుకాపాడండి- ఆప్టా

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాష్ట్రంలో జిఓ 117కు ప్రత్యామ్నాయంగా తెస్తున్న మార్పులో భాగంగా ఫౌండేషన్ ప్రాథమిక పాఠశాల ను1,2 తరగతులతో ఏర్పాటు చేసి, అందులో 1:30 ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఇప్పుడు ఏర్పడే అనేక రకాల ప్రాథమిక పాఠశాల లో ఫౌండేషన్ ప్రాథమిక పాఠశాలల సంఖ్య అధికం. అందులో 20 నుండి 30 మధ్యలో నమోదు గల పాఠశాలల సంఖ్య ఎక్కువ. అందువలన రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య ఎక్కువ అయ్యే ప్రమాదం ఏర్పడుతోంది. తరువాత కాలంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు జీరో ఎన్రోల్మెంట్‌తో మూత పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని గతంలో ఉదాహరణలు చాలా ఉన్నాయి. ఈ ప్రమాదం రాకుండా ఉండాలి అంటే ఫౌండేషన్ ప్రాథమిక పాఠశాల లో కూడా 1:20 ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ప్రకారం పోస్టులు కేటాయింపు జరగాలని ఎపి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు ఎజిఎస్ గణపతిరావు, ప్రధాన కార్యదర్శి కె ప్రకాష్ రావులు వ్రాత పూర్వకంగా మానవ వనరులు శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి, ప్రాథమిక విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్కి ప్రాతినిథ్యం చేశారు. అదేవిధంగా మో%శ్రీ%00శాల యందు ప్రధానోపాధ్యాయుడుగా సర్ఫస్‌గా ఉన్న స్కూల్ అసిస్టెంట్‌లను నియమించటం కంటే వారిని ప్రాథమికోన్నత పాఠశాల నియమించి వారి యొక్క విషయ పరిజ్ఞానం విద్యార్థులకు అందించిన ప్రయోజనం ఉంటుందని వారు ప్రాతినిథ్యం చేశారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుడుగా సెకండరీ గ్రేడ్ టీచర్లకు ప్రమోషన్ కల్పించి నియమించాలని డిమాండ్ చేశారు.

ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) గా ప్రాథమిక పాఠశాల విద్యార్థుల క్షేమం కాంక్షతో ఈ ప్రతిపాదనలు తాము మొదట నుండి చేస్తూ ఉన్నామని గౌరవ మంత్రి అధికారులు తమ ప్రతిపాదనలు ఆమోదించవలెనని వారు కోరినట్లు డేవిడ్ చిన్నబాబు బచ్చు అధ్యక్షుడు ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా తెలియచేశారు.

ముష్కర ఉగ్రవాద మూకలు దాడులు అమానుషం

ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం నెల్లూరు జిల్లా శాఖ ఖండన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ముష్కర ఉగ్రవాద మూకలు దాడులుకు - మోడీ ప్రభుత్వం దేశంలో భద్రతా నిర్లక్ష్యానికి బలైపోయిన భారతీయలకి ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం నెల్లూరు నగర శాఖ అశ్రునివాళి అర్పించారు. జమ్మూకశ్మీర్‌లో పహల్గంలో జరిగిన ఉగ్రదాడి యావత్ భారతావనిని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. తెల్లటి మంచు కొండల్ని ఎర్రటిరక్త ప్రవాహంలో ముంచింది. పచ్చని పర్వతాల మధ్య విహరిస్తున్న అమాయిక భారతీయ పర్యాటకులపై ముష్కర ఉగ్రవాదులు విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల వలన దేశంలో మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన 28 మంది తమ విలువైన ప్రాణాల్ని కోల్పోయారని ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం నెల్లూరు జిల్లా కన్వీనర్ కె వినోదమ్మ నెల్లూరు నగర సమితి అధ్యక్ష కార్యదర్శులు వనజ సోఫియాలు ఓ ప్రకటనలో ముష్కర ఉగ్రవాద మూకలు దాడులుకు దేశంలో మోడీ ప్రభుత్వ భద్రతా నిర్లక్ష్యానికి బలైపోయిన భారతీయలకి అశ్రునివాళి అర్పించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-వరికుంటపాడు : రాష్ట్ర మాజీ మంత్రి, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో ఈనెల 30 నుంచి మే 4 వరకు జరుగు శ్రీ అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రికను వరికుంటపాడు మండల టిడిపి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడుసుమల్లి వెంకట నారాయణ, చంద్ర మధుసూదన్ రావు, అడుసు మల్లి రజి బాబు, ముజ్జే లక్ష్మీనారాయణ, నాదెండ్ల రాజా, ఆరికొండ వెంకటరత్నం పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-కలువాయి: మండల కేంద్రమైనకలువాయిలోని ముదిరాజ్ పాళెంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేక పూల అలంకరణతో కన్నుల పండుగలా గ్రామోత్సవాన్ని నిర్వహిచారు.

ఓ బస్సులో రూ.34లక్షల నగదు స్వాధీనం

విశాలాంధ్ర-మనుబోలు : మిర్యాలగూడకు చెందిన ఓ మహిళ హైదరాబాద్ నుండి చెన్నై కు కీర్తి ట్రావెల్స్ లో నగదు ప్రయాణిస్తుండగా మనుబోలు ఎస్.రాకేష్ తన సిబ్బందితో కలిసి వాహనాలను ఆదివారం తనిఖీ చేస్తుండగా డబ్బును గుర్తించి స్వాదీనం చేసుకున్నారు. ఈ సమయంలో నగదుకు సంబంధించిన మహిళ డబ్బుకు సంబంధించి సరైన వివరాలు తెలియజేయకపోవడంతో నగదు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నగదుకు సంబంధించి సరైన వివరాలు ఇవ్వని యెడల ఈ విషయాన్ని ఇన్కమ్ టాక్స్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు.

లారీని ఢీకొన్న కారు..ఒకరు పరిస్థితి విషమం

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు మండలం కాగితాలపూరు రోడ్‌లో ఆదివారం మధ్యాహ్నం ఆగి ఉన్న లారీని ఆరు ఢీకొందినీతో ఒకరి గాయాలు ఇంకొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు సైదాపురం మండలం తూర్పు కొండల గ్రామానికి చెందిన మల్లేష్ రాజు అనే ఇద్దరు నెల్లూరు నుండి తమ పెడుతూ మార్గమధ్యమైన కాగితాల పూర్ రోడ్లు లారీలు ఢీకొని డివైడర్ను ఢీకొని మరో ఆగి ఉన్న లారీని ఢీకొని మనీష్ కు గాయాలు కాగా రాజుకు రెండు కాళ్లు కారులోని ఇరుక్కుపోయాయి సమాచారం తెలుసుకున్న మనుబోలు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి చక్కదిద్ది 108 లో రాజును మన్నిష్టం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాలకు కండలేరు జలాశయం నుండి నీరందించాలి-మిడతల రమేష్

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలో అన్యాక్రాంతమైన అటవీ భూములను పరిరక్షించాలని బిజెపి నేత మిడతల రమేష్ రాష్ట్ర మం త్రులకు విజ్ఞప్తి చేశారు. సోమశిల కండలేరు రెండు జలాశయాల మధ్య రాపూరు మండలం ఎత్తైన ప్రాంతంగా ఉంది. కండలేరు జలాశయం నిర్మాణంలో 12 గ్రామాలు కండలేరు జలాలలో కలిసిపోయాయి. రెండు మేజర్ డ్యాములు పక్కనే ఉన్న రాపూరు మండలంలోని తొమ్మిది గ్రామాలకు నీటి సౌకర్యం లేదు. కండలేరు జలాశయం నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వెలిగోను చెరువు కు నీరు తరలించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు రమేష్ విజ్ఞప్తి చేశారు. అక్కడనుండి గ్రావిటీ ద్వారా అనేక చెరువులకు నీరు అందించే అవకా శం ఉందని విజ్ఞప్తి చేశారు.రాపూరు మండలంలో అటవీ భూములు ఆక్ర మణ పై దృష్టి సారించాలని అడవి లో వృక్షాలను నరికేసి ఆక్రమించుకో వడం పర్యావరణాన్ని ధ్వంస చేయ డమే. పర్యావరణ హితం కోసం అటవీ సంపదను కాపాడాలని అట వీ శాఖ మంత్రి డిప్యూటీ ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కు బిజెపి నేత రమేష్ విజ్ఞప్తి చేశారు.అటవీ అధికారులు రెవెన్యూ అధికారులు సర్వేయర్లు అన్యాక్రాంతమవుతు న్న అటవీ భూములను నోటిఫై చేసి 7ఏ నోటీసులను ఆక్రమణదారుల కు అందించారు.ఆ భూములు పట్ల దృష్టి సారించాలని పవన్ కళ్యాణ్‌కు రమేష్ విజ్ఞప్తి చేశారు.